RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి62 పేజీలు 04 శనివారం 16 ఆగస్టు 2025

## గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ



మన సాక్షి గొంతుక డెస్క్ భారత్ దేశం స్వాతంత్ర్య సాధన శత వసంతాలు పూర్తి చేసుకునే 2047 నాటికి దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని..ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.మన బలం హైదరాబాద్ అని..ప్రపంచ వేదికపై మన బ్రాండ్ హైదరాబాద్ ను మరింత విస్తరించేందుకు పలు అంతర్జాతీయ ఈవెంట్లను హైదరాబాద్ లో నిర్వహించేలా నిర్ణయాలు తీసుకున్నాం అన్నారు. అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం అని..ఇదే మేం తెచ్చిన మార్పు అని రేవంత్ రెడ్డి చెప్పారు

## లక్ష కోట్లతో కొత్త పథకం



మన సాక్షి గొంతుక డెస్క్ యువతకు ప్రధాని నరేంద్ర మోదీ గుడ్ న్యూస్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం ప్రారంభించారు.దీనికి ప్రధాన మంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు చెప్పారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన యువతకు రూ.15వేలు అందించనున్నట్లు తెలిపారు. యువత సరికొత్త ఆలోచనలతో ముందుకొస్తే అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అన్ని విషయాల్లో ఆత్మనిర్భర్ లక్ష్యమని మోదీ అన్నారు. దేశ ప్రజలకు దీపావళీ కానుక ఇస్తామని మోదీ తెలిపారు. ఈసారి డబుల్ దీపావళి అందిస్తామన్నారు. హైపవర్ కమిటీ ఏర్పాటు చేసి జీఎస్టీ సంస్కరణలు తీసుకొస్తామన్నారు. సామాన్యులకు ప్రయోజనం కలిగేలా..రోజువారీ వస్తువుల ధరలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. సంస్కరణల విషయంలో ప్రజలు తమకు మద్దతు పలకాలని మోదీ కోరారు.



## రేవంత్‌ను నేను విమర్శించలేదు

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని ఏనాడూ విమర్శించలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నా మంత్రి పదవి అంశంపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. నాకు పదవి వచ్చేటప్పుడు ఎవరూ ఆపలేరు.ఆపితే ఊరుకోను కూడా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదవి ఇవ్వకపోతే.. ఇవ్వలేదు.. కనీసం మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మేము ఓట్ల చోరీ చేస్తే..

### తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ గెలిచేదా?





మన సాక్షి గొంతుక డెస్క్ రాహుల్ గాంధీ ఆరోపణలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ వ్యాఖ్యలను ఆయన తిప్పికొట్టారు.ఓట్ల చోరీకి, బీజేపీకి ఏం సంబంధం? అని రాహుల్ గాంధీపై మండిపడ్డారు. మేం ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ గెలిచేదా? ఇండీ కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా? కేంద్రంలో బీజేపీకి 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? అంటూ రాహుల్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందన్నారు.


## అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్లే



మన సాక్షి గొంతుక డెస్క్ అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్ల వస్తున్నాయని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు.మనం టెస్ట్ చేసుకుంటే తప్ప బయటపడే ప్రసక్తి లేదు కాబట్టి మనం తప్పకుండా ఈ క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్ చేసుకోవాలని సూచించారు.

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్

మన సాక్షి గొంతుక డెస్క్ శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు.తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.





## భీమారం బీజేపి పార్టీ ఆధ్వర్యంలో

## ఘనంగా 79వ ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మనసాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల జిల్లా భీమారం భీమారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్ అనంతరం కార్యకర్తలతో కలిసి భీమారం ఏపలబోడ వాటర్ ట్యాంక్ వద్దనుండి కొత్తగూడెం వరకు బైకులతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ తీశారు ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మాడెం శ్రీనివాస్ వేల్పుల రాజేష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఆకుదారి శెంకర్, సెగ్గెం మల్లేష్, దుర్గం కత్తెర సాల, కార్యదర్శి తాటి సమ్మగౌడ్, బూతు అధ్యక్షులు దుర్గం వినోద్, ఆవిడపు సురేష్, దుర్గం జెనార్దన్, కుడంత శ్రీనివాస్, యువమోర్చ సెగ్గెం సందీప్, మహిళ మోర్చ మేడి విజయ, నాయకులు గాలిపెల్లి నాగ భూషణం, దుర్గం బాలయ్య, అనపర్తి రాజం, ఆకుదారి మల్లేష్, ఆకుదారి చెంద్రయ్య, సుధాకర్ రెడ్డి, రాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు...



## గూడెం హైస్కూల్లో చదివి

## అమెరికాలో శాస్త్రవేత్తగా



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుగూడెం గ్రామం హైస్కూల్లో చదువుకొని బెదిర నరసయ్య లక్ష్మి వారి యొక్క కుమారుడు బెదిర శ్రీనివాస్ అమెరికాలో శాస్త్రవేత్తగా వృత్తి నిర్వహిస్తున్నారు వారు చదువుకున్న స్కూలుకు వారి యొక్క గుర్తింపుగా 2023 24 హైస్కూల్లో ఎస్ఎస్సి మొదటి బహుమతి పదివేల పదహారులు రెండో బహుమతి 5000 ఇవ్వడం జరిగినది వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థి విద్యార్థులు మంచి చదువులు చదువుకొని మన గ్రామానికి మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని బెదిర శ్రీనివాస్ ఫోన్లో సందేశం పంపడం జరిగినది వారికి గ్రామ ప్రజల తరఫున వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం చిట్టెను సరిత శ్రీనివాసరావు మాజీ సర్పంచ్

## జెండా ఆవిష్కరణ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగాతెలంగాణ చౌకులో తెలంగాణ విగ్రహం వద్ద ముస్తాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ పక్షాన జాతీయ జెండా ఆవిష్కరణ 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎగరవేయడం జరిగింది



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న.

## జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్.

మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 విజయభాస్కర్గద్వాల పట్టణంలోని కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో మైలగడ్డ జయ ప్రకాశ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు ప్రేమ్ రాజ్,రంగస్వామి, వెంకట్రాములు, లక్ష్మన్న,గొర్ల తిమ్మప్ప, బీచుపల్లి,కార్తిక్,అంజి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 79వ

## స్వాతంత్ర్య దినోత్సవవేడుక

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 విజయభాస్కర్జిల్లా కేంద్రంలోని రిజిస్టర్ కార్యాలయం దగ్గర రియల్ ఎస్టేట్ సంగం ఆఫీస్ నందు 79వ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అంజి మరియు ఉపాధ్యక్షుడు నరసింహ. కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతు ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం నేడు స్వేచ్ఛ స్వాతంత్ర్య లో జీవిస్తున్నామని కుల మతాలకు అతీతంగా దేశ అభివృద్ధిలో ఐక్యతగా ముందుకు సాగాలి మరియు దేశ అభివృద్ధి హక్కుల సాధనకై దేశ ప్రజలందరూ ఐక్యతతో సాగాలని జోగులాంబ గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అంజి అన్నారు ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అంజి మరియు ఉపాధ్యక్షుడు నరసింహ తో పాటు రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు, ఏజెంట్లు, మరియు వ్యాపారవేత్తలు, బిల్డర్స్, తదితరులు ఉన్నారు

## శంషాబాద్‌లో జాతీయ జెండాల ఆవిష్కరణ



మన సాక్షి గొంతుక.శంషాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని వివిధ స్టాండ్‌లలో జాతీయ జెండాల ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని బిఎంఎస్ ఆటో %ట% టాక్సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా, ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్, జగదీష్, రవి, నరేందర్, చారి, రఘు, మల్లేష్, ఆఫీస్, శంకర్, రాజు, మహేష్, శేఖర్, రంజిత్, దర్శన్, కృష్ణ, బండి, శీను, చింటూ, శ్రీకాంత్, సుమన్, హర్ష, శివ, నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ, “జాతీయ జెండా ప్రతి భారతీయుడికి స్వాతంత్ర్య భావాన్ని, దేశభక్తిని గుర్తు చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా యువత, కార్మికులు, స్థానికులు జాతీయ చైతన్యం పెంపొందించుకోవాలి. ప్రతి స్టాండ్‌లో జెండా ఆవిష్కరణ ద్వారా స్వాతంత్ర్యమే కాకుండా సామాజిక చైతన్యాన్ని కూడా ప్రోత్సహిస్తున్నాం,” అని



అన్నారు.కార్యక్రమం సజావుగా, ఉత్సాహభరిత వాతావరణంలో పూర్తయింది. స్థానికులు, స్టాండ్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని గర్వంగా వీక్షించారు.



## ప్రతి తండాలో రక్షిత

## త్రాగునీటి కేంద్రం ప్రారంభం



మన సాక్షి గొంతుక. కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో ప్రజలకు రక్షిత త్రాగునీటిని అందించే ఉచిత శుద్ధి కేంద్రాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ప్రారంభించడంతో స్థానికులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఐక్యత ఫౌండేషన్ తో కలిసి రూ.1,50,000 (ఒకలక్ష యాభై వేల) వినియోగించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయగా, ఫ్లోరైడ్ సమస్య కారణంగా తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు ఉచిత త్రాగునీటి ప్లాంట్ల ఏర్పాటు జరుగుతున్నదని తెలిపారు. ప్రతి తండాను ఫ్లోరైడ్ రహితంగా మార్చే లక్ష్యంతో ఈ ప్రయత్నం కొనసాగుతుందని, తండాలో నిర్మాణంలో ఉన్న కొత్త దేవాలయానికి అభివృద్ధి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, తండా అభివృద్ధికి, ఆరోగ్య పరిరక్షణకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందిస్తున్న సహకారానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సోమ్లు నాయక్, రాజు నాయక్, దీప్ల నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజునాయక్, గోపాల్, చిన్నా, వినోద్, గణేష్, మునియా, తులసిరామ్, ప్రవీణ్, పవన్, ఆనంద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఆహ్వానం: జగన్మోహన్ కుమారుడి

## వివాహానికిమహబూబ్ నగర్ ఎమ్మెల్సీ

## నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం



ప్రజా గొంతుక.షాద్‌నగర్: షాద్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కుమారుడి వివాహానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆహ్వానించారు. ఈ వివాహం ఈనెల 17న, ఆదివారం, శంషాబాద్ క్లాసిక్ 3 ఫంక్షన్ హాల్‌లో రాత్రి 10:51 గంటలకు జరగనుంది.మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి కేటీఆర్ ను సన్మానిస్తూ, తన కుమారుడి వివాహానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ వివాహానికి కేటీఆర్ హాజరై పాల్గొనే తీరును ఆయన ఇప్పటికే తెలిపినట్లు సమాచారం.



## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 15 హైదరాబాద్ బాలానగర్ రాజు కాలనీ చౌరస్తాలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బండి రమేష్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీకాంత్ పటేల్ ఘనంగా స్వాగతం పలికారు. పూలదండ వేసి శాలువతో సత్కరించారు. అనంతరం బండి రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయ గీతం పాడిన అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలం స్వాతంత్రం సిద్ధించిందని కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. భారత్ మాతాకీ జై స్వాతంత్ర దినోత్సవం వర్ధిల్లాలి అనే నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ పులి శివకుమార్ గౌడ్ బైరగాని సదానందం దండు రవి గౌడ్ పులి శ్రీకాంత్ గౌడ్ బి ఎస్ ఎస్ కుమార్ రామ్మోహన్ సురేష్ తదితర నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

## ఘనంగాఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//దేశం స్వతంత్రం పొందిన 79 సంవత్సరాల గర్వకారణమైన యాత్రలో, రామగుండం నియోజకవర్గం గర్వంగా మరో అడుగు వేసింది. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు, ప్రజల ప్రియతమ నాయకులు, ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ తాను ఆధ్వర్యం వహిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు వినమ్రమైన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కార్మిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని వేడుకను విజయవంతంగా చేసారు. జెండా ఆవిష్కరణ అనంతరం రాజ్ ఠాగూర్ ప్రసంగిస్తూ, “స్వాతంత్రం అనేది మనకు భిక్షగా లభించినది కాదు. ఇది వేలాది మంది మహానుభావుల త్యాగఫలితంగా లభించింది. వారు పోరాడిన విలువలపై మనం నడవాలి. రామగుండం ప్రజల అభివృద్ధే నా ప్రథమ లక్ష్యం. అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే మూడు సూత్రాలతో నేను ముందుకు సాగుతున్నాను” అని అన్నారు.

అభివృద్ధి పథంలో రామగుండం

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించుతూ ఆయన మాట్లాడుతూ, “రామగుండం లో విద్యుత్, నీరు, రోడ్లు, వైద్యం, విద్య రంగాల్లో అనేక ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. కేంద్రం మరియు రాష్ట్రం కలిసికట్టుగా ముందుకు వెళు న్నాయి. ముఖ్యంగా గిరిజనులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, మహిళా శక్తికరణకు ప్రత్యేక పథకాలు అమలవుతున్నాయి” అన్నారు.

పాలకులదే బాధ్యత %–% ప్రజలది పాలుపంచుకోవాలి

ప్రజలు పాలకులతో కలిసి ముందుకు రావాలని ఆయన సూచించారు. “ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సహకారంతోనే ఫలవంతం అవుతాయి. ప్రతి పౌరుడి బాధ్యత, దేశాభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించడం. పాత సామెతే అయినా గుర్తుంచుకోవాలి %–% ‘సర్వజన హితాయ, సర్వజన సుఖాయ’ అనే లక్ష్యంతో ముందుకెళ్లాలి” అని రాజ్ ఠాగూర్ అన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి

జెండా ఆవిష్కరణ అనంతరం స్థానిక విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులకు పతకాలు, బహుమతులు పంపిణీ చేస్తూ వారి ప్రతిభను అభినందించారు.

ఈ 79వ స్వాతంత్ర దినోత్సవం మరింత బాధ్యతతో, ఉత్సాహంతో, దేశాభిమానం, ప్రజా సంక్షేమం పట్ల అపారమైన అంకితభావంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాజ్ ఠాగూర్ అన్నారు. “రామగుండం రాబోయే సంవత్సరాల్లో రాష్ట్రంలో ఒక ఆదర్శ నియోజకవర్గంగా నిలవాలి %–% ఇదే నా కల, ఇదే నా లక్ష్యం” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజమణి కొల్లిపాక సుజాత మహంకాళి స్వామి పాతిపల్లి ఎల్లయ్య ముస్తఫా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు సోషల్ మీడియా తదితరులు ఉన్నారు

# తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 15 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం కేంద్రంలో 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన తాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ మజీద్ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించరు. తాసిల్దార్ మాట్లాడుతూ ముందుగా

79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మన భారతదేశం స్వాతంత్రం వచ్చి నేటికీ 79 సంవత్సరాలు అవుతున సందర్భంలో మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన్నటువంటి భారత రాజ్యాంగం వల్ల మన విధుల్లో ఉన్నాం అన్నారు ముఖ్యంగా ఇప్పటివరకు మనం దేశంలో ఇంత స్వాతంత్రం గా ఉంటున్నామంటే దేశ రక్షణకై రాత్రులు పగళ్ళు నిద్ర మానుకొని మన జవాన్లు మన దేశం కోసం యుద్ధాలను సైతం ఎదుర్కొంటూ ఉన్నారు కాబట్టే మనం ఇక్కడ ఉంటున్నాం అన్ని తెలిపారు. అనంతరం స్వీట్స్ పంచుకొని జెండా ఆవిష్కరణకు వచ్చిన విద్యార్థులకు బహుమతులుగా పెన్ను నోటు బుక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, యంఈఓ చెరుకు రాజన్న, రేషన్ డీలర్లు, గొల్లపెల్లి గ్రామంస్తులు, తదితరులు పాల్గొనరు.



## స్థానిక 14వ డివిజన్‌లో ఎల్కలపల్లి గేట్ లో డ్రైనేజీ ,రోడ్డుల పరిస్థితిని పరిశీలించడానికి

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని// మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా ఎమ్మెల్యే ఆదేశాలు మేరకుకాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి సందర్శన చేశారు. స్థానిక ప్రజల సమస్యలను సమీక్షించిన అనంతరం,డ్రైనేజీ రోడ్డులను వెంటనే నిర్మించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పూర్తిగా లేని కాడ సీసీరోడ్లు డ్రైనేజీలకు కూడా సీట్ లైట్లు ప్రత్యేక ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరినారు ప్రజల సౌకర్యం కోసం డ్రైనేజీ ,రోడ్డుల అభివృద్ధి అనివార్యమని, త్వరితగతిన పనులు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుల సతీష్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ కార్పొరేటర్ 14వ డివిజన్ అధ్యక్షులు బూర్ల శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నూరి శంకర్ గ్రామపంచాయతీ అధ్యక్షులు మానాల ప్రభాకర్ దెబ్బడ మల్లేష్, కన్నూరు సాయి చరణ్, పసుపుల సాయి,సునీల్, చేకూరి సాయి,బడుగు శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గున్నారు



## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 15 హైదరాబాద్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో బాలానగర్ సీఐ నరసింహారాజు జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయగీతం ఆలపించిన అనంతరం సీఐ నరసింహారాజు మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల అలుపెరుగని పోరాటం మనకు స్వాతంత్రం సిద్ధించిందని ఈరోజు మనం జెండా ఎగరేస్తున్నప్పుడు మనకు ఆ స్వాతంత్రం అందించడానికి కష్టపడిన ఎంతో మంది వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. స్వాతంత్రం అంటే కేవలం స్వేచ్ఛ మాత్రమే కాదు బాధ్యత కూడా అని మన ప్రాంతం మన ప్రజల భవిష్యత్తు ప్రజల సహాయ సహకారాలు ఉన్నప్పుడే క్రైమ్ అనేది అడ్డుకట్టపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు హాజీ వినోద్ సరిత హనుమయ్య లా అండ్ ఆర్డర్ కానిస్టేబుల్స్ క్రైమ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ప్రభాత బేరీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 15 హైదరాబాద్ 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ప్రభాత భేరి లో ఉదయం 6 గం.లకు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ప్రభాత భేరిలో బాలుర ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేశాధారణ ధరించి వీధులన్నీ తిరుగుతూ భారతీయ వీరులం భరతమాత బిడ్డలం శాంతి కోరు పాపలం సమత పెంచు బాలలం అనీ పాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గొంతెత్తి నినదిస్తూ ఉప్పొంగిన ఆనందంతో దేశంపై గౌరవాన్ని చాటారు.ప్రసంగాలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, యువజన సంఘాలు, మహిళలు ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వసంత్ విహార్ ఫేజ్-1లో ఘన జాతీయ జెండా ఆవిష్కరించిన-మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్

ప్రజా గొంతుక.బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని వసంత్ విహార్ ఫేజ్–1, ఫేజ్–2, శ్రీమారుతి నగర్, శ్రీకృష్ణ, చంద్రవిహార్, మాతృశ్రీ నగర్, జనప్రియ, శ్రీనిలయం వంటి వివిధ కాలనీల సంయుక్త ఆధ్వర్యంలో ఏస్ ఆర్ జిమ్ వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యెన్నం కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి, అమడపురం రాజు గౌడ్, హర్ష, నారీమల్ల శ్రీనివాస్, పర్వతయ్య, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, కిట్టు, శివ, రమేష్ బాబు, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మదన్ మోహన్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, బాల్ రెడ్డి, నారా శ్రీశైలం, సాయి రామ్, ప్రకాష్ రావు, నారాయణ, చారి, శ్రీశైలం, నవీన్, శ్రీనివాస్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.కాలనీ అధ్యక్షుడు యెన్నం కిష్టా రెడ్డి మాట్లాడుతూ, “కాలనీ అభివృద్ధి, శుభ్రత, రహదారి, నీటి సదుపాయాల కోసం అందరం కలసి కృషి చేస్తాం. ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన మాజీ కార్పొరేటర్ అర్జున్‌కి మన కాలనీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం” అని అన్నారు.మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ మాట్లాడుతూ, “స్వాతంత్ర్యం అంటే కేవలం చరిత్ర కాదు, మన బాధ్యత. ప్రతి కుటుంబంలో దేశభక్తి భావన పెంపొందించడమే ఈ జెండా ఆవిష్కరణ ఉద్దేశ్యం. వసంత్ విహార్ ఫేజ్–1 సహా పరిసర కాలనీల అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటాను. యువత, శ్రామికులు జాతీయ చైతన్యాన్ని పెంపొందించాలి” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు అర్జున్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఆయన చూపిన చొరవను ప్రశంసించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.



## ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండా ఎగరవేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్.

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 15 హైదరాబాద్ ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొని జాతీయ జెండా ఎగరవేసిన జి విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎగురుతున్నది మువ్వన్నెల కీర్తిపతాకందేశ సమైక్యతకి అది తలమానికంమహాత్ముల త్యాగానికి అది త్యాగఫలం.ధైర్యానికి ప్రతీక అయిన కాషాయవర్ణం.సత్యానికి చిహ్నామైన శ్వేతవర్ణం...ప్రగతికి ప్రతిరూపమైన హరితవర్ణం.స్వాతంత్ర భావాన్ని ప్రతిబింబించే.విజయద్వాజానికి భరతమాత ముద్దుబిడ్డల వందనం.స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ... వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ 75వ, స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 79స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా

మన//సాక్షి//గొంతుక//గోదావరిఖని//కార్పొరేషన్‌ఏరియాగోదావరిఖనినిర్వహించబడ్డాయి.



ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ గారు జాతీయ జెండా ను ఎగురవేస్తూ, అందరూ ఏకకంఠంతో జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశభక్తి నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మారుమ్రోగింది. వేడుకల్లో భాగంగా, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదినాన్ని పురస్కరించుకొని, వారి సతీమణి మరియు సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ ప్రత్యేకంగా హాజరయ్యారు. స్థానిక ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ , రాజ్ ఠాకూర్ ప్రజా సేవా పట్ల అంకితభావం, రామగుండం అభివృద్ధి కోసం ఆయన కృషి గురించి ప్రస్తావిస్తూ, ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ తమ కుటుంబానికి తోడుగా ఉండాలని కోరారుకార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళా సంఘ సభ్యులు, యువత, ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దేశభక్తిని, ఐక్యతను చాటారు.

## డబ్ల్యూ జే ఐ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు డబ్ల్యూ జే ఐ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మేకర్తి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు అధికారులకు ప్రెస్ క్లబ్ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//. రామగుండం కార్పొరేషన్ ఏరియాఈ సందర్భంగా సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ప్రత్యేకంగా శుక్రవారం ఉదయం 8:00 గంటలకు ఇన్ క్లాయిన్ కాలనీ, రామగుండంలో యూత్ కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీ హరిహర నాయక్ ఆధ్వర్యంలో ఓ విస్తృత సేవా కార్యక్రమం ప్రారంభించబడింది. ఇందులో భాగంగా రక్తదాన శిబిరం, అలాగే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌ. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్వయంగా రక్తదాతలను అభినందిస్తూ మాట్లాడుతూ, “నాలో గల ప్రతి ఒక్క శ్వాసా ప్రజాసేవకే అంకితం. నా జన్మదినాన్ని ప్రజలకు అంకితం చేసే దిశగా ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో నాకు ఎంతో ఆనందంగా ఉంది. యూత్ కాంగ్రెస్ యువ నాయకులు నిరంతరం ప్రజాసేవా మార్గంలో నడవడం ప్రశంసనీయం,” అని తెలిపారు.రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది యువత రక్తదానం చేయగా, దాదాపు 250 పేద కుటుంబాలకు నిత్యావసర దుస్తులు మరియు కంబళ్లు పంపిణీ చేయబడ్డాయి. ఈ సందర్భంగా లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అందరూ ఎంతమంది మాజీ కార్పొరేటర్ శంకర్ నాయక్ పలువురు ముఖ్య నేతలు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యంగా యూత్ కాంగ్రెస్ నాయకత్వంలో భాగస్వామ్యం అయిన హరిహర నాయక్, “మేము మన నేత రాజ్ ఠాకూర్ అడుగుజాడల్లో నడుస్తున్నాము. రక్తదానం వంటి కార్యక్రమాలు సమాజానికి ఇవ్వగలిగే గొప్ప కానుకలలో ఒకటి,” అని అన్నారు.ఈవిధంగా ఎమ్మెల్యే జన్మదినాన్ని సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలుగా మలచడం ద్వారా రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఒక కొత్త మార్గాన్ని చూపించారనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తీకరించారు.

## బాలానగర్ ఏసీపి సిఐ లకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 15 హైదరాబాద్ బాలానగర్ పోలీస్ స్టేషన్ ఏసిపి పి నరేష్ రెడ్డి సీఐ నరసింహ రాజు లకు మర్యాదపూర్వకంగా కలిసి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ మొదట ఏసిపి సిఐలను శాలువాతో సన్మానించి స్వాతంత్ర కానుకగా జాతీయ జెండా ఇచ్చి సన్మానించిన పులి శ్రీకాంత్ పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ ప్రాంతంలో శాంతి భద్రత విషయంలో రాజీ లేకుండా ధర్మబద్ధంగా డ్యూటీ నిర్వహిస్తూ ప్రజల మెప్పులు పొందుతున్న ఏసిపి సీఐ లకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మన సాక్షి జర్నలిస్ట్ టి రాజగోపాల్ పులి శివకుమార్ గౌడ్ బైరగాని సదానందం దండు రవి గౌడ్ పులి శ్రీకాంత్ గౌడ్ బి ఎస్ ఎస్ కుమార్ రామ్మోహన్ సురేష్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన ముస్తాబాద్ తహసీల్దార్....



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను వరించిన అవార్డు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ.ముస్తాబాద్ మండలంలో ప్రస్తుతం తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఆర్ సురేష్ కి ఉత్తమ ఉద్యోగి అవార్డు వరించింది. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేతృత్వంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఈ ప్రశంస పత్రాన్ని ఆర్ సురేష్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... విధుల పట్ల అంకితభావం,నిబద్ధతతో పని చేసుకుంటున్న తనను గుర్తించి. ఈ ప్రశంసాపత్రం తనకి అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రశంసాపత్రంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. మండల తహసీల్ పరిధిలో ప్రజా సమస్యలు నెరవేర్చడంలో ముందుంటానని పేర్కొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 15 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి పండగను సంఘ సభ్యులు ఐక్యతతో కలిసి ఘనంగా నిర్వహిస్తారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు తాండ్ర కిరణ్ జెండా ఆవిష్కరణచేసినారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ సభ్యుల కు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో మంది అమరులు ప్రాణాలు అర్పించిన ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా మన భారతదేశానికి స్వాతంత్రం రావడం జరిగింది. వారందరినీ ఒక్కసారి స్మరించుకుంటూ జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. మా సంఘం ఐక్యతకు నిలువత్తు నిదర్శనమని తెలిపారు ప్రతి సభ్యుడు సంఘం అభివృద్ధి కొరకై కట్టుబడి ఉన్నామని ఇప్పటివరకు ఒకే కుటుంబంగా ఉంటున్నామని ఇకముందు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప అధ్యక్షులు దావుల రాకేష్ కుమార్, నలువాల అంజయ్య,ప్రధాన సలహా దారుడు గంగాధర మధుసూదన్, చిట్యాల దుబ్బయ్య,జేరిపోతుల రాకేష్,సుద్దాల రాజలింగు, నలువాల రమేష్, జేరిపోతుల అంజయ్య,గొల్లపల్లి అంజయ్య,కాంపల్లి రాజలింగం,తుడుం దుర్గయ్య, కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

## అందించిన చిట్నేని మాధవి వెంకటేశ్వర్లు దంపతులు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండలం తెర్లమద్ది గ్రామానికి చెందిన కొమ్మెట ఎల్లం రజిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు వీరిది నిరుపేద బీద కుటుంబం భార్య భర్తలు కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు ఇటీవల మొదటి కూతురు సాయి ప్రియ (ఝాన్సీ ) వివాహం ఈనెల 17న నిర్ణయించడంతో చేతిలో చిల్లిగవ్వ లేక ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతూ దాతల సహాయం కోరుతున్న సందర్భంలో గూడెం గ్రామానికి చెందిన చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు నిరుపేద కుటుంబానికి తోసిన సహాయం చేసి ఆదుకోవాలని కొల్లూరు శంకరయ్య వారి దృష్టికి తీసుకువెళ్లగా పెద్ద మనసుతో వెంటనే స్పందించిన చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు నిరుపేద పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు ఈ సందర్భంగా మాధవి వెంకటేశ్వరావు దంపతులకు సాయి ప్రియ ఝాన్సీ తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు బీద కుటుంబానికి దాతలు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొల్లూరు శంకరయ్య సుంచు బాబు కొల్లూరి నాగరాజు ఎడ్ల వెంకటయ్య ముక్క నరసయ్య సుంచు మల్లేష్ పెద్దొల్ల పోచయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ పల్లపు రామకృష్ణ

మన సాక్షిగొంతుకప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామజిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పల్లపు రామకృష్ణ, ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్నికయ్యాడు పంద్రాగస్టు నాడు జనగామ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు, విధులు సక్రమంగా నిర్వహించినందుకు గాను అవార్డు వచ్చినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు, ఉత్తమ అవార్డు అందుకున్న పల్లపు రామకృష్ణను బండనాగరం విజయ డైరీ డైరెక్టర్లు అభినందించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఎసిఎస్ చైర్మన్



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పిఎసిఎస్ సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్లు, సీఈవో బాలస్వామి, నాయకులు పాల్గొన్నారు.

## చైర్మన్ ను సన్మానించిన జర్నలిస్టులు



తెలంగాణ ప్రభుత్వం సహకార సంఘాల పాలకవర్గాల గడువు ఆరు నెలలు కొనసాగించడంతో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ బచ్చన్నపేట జర్నలిస్టు లు శాలువలతో సన్మానించారు.

# ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగాఅన్నదానకార్యక్రమం



మన// గొంతుక// గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియాకాంగ్రెస్ పార్టీ నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ జన్మదినం సందర్భంగా సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం స్థానిక ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదిన సందర్భంగా స్థానిక నగరపాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఖని ప్రధాన చౌరస్తాలో సుమారు 1000 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారునాయకులు బొంతల రాజేష్ మాట్లాడుతూ మా నాయకుడు రాజ్ ఠాగూర్ పుట్టినరోజు వేడుకలు భాగంగా సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని వ్యక్తం చేశారు అలాగే రామగుండం చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ కూడా మద్దతు ఇవ్వాలని కోరారు రానున్నటువంటి రోజుల్లో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలతో రాష్ట్ర నాయకత్వాన్ని బలపరుస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్పూరుగుట్టలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, ఆగస్టు 15, (మనసాక్షి గొంతుక) :చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. దేవస్థాన ప్రాంగణంలో చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మువ్వెన్నెల జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను కొనియాడారు. భక్తులు, గ్రామస్తులకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఓ లక్ష్మీ ప్రసన్న, ధర్మకర్త మండలి సభ్యులు డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, రత్నాకర్ రెడ్డి, చల్ల వెంకటరమణ దేవి, బుక్య శ్రీను నాయక్, కొలిపాక రాజు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణ మాచార్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎగరవే ఎగరవే జెండా ఆకాశం నిండా....

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...






మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, ఆగస్టు 15.రామకృష్ణాపూర్ పట్టణంలో 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజశేఖర్,క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ గద్దె రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆరెంద స్వామి, సెయింట్ జోసెఫ్ పాఠశాలలో పాఠశాల ఇంచార్జి సల్ల రమేష్, సెయింట్ జాన్స్ పాఠశాలలో డైరెక్టర్ పొన్నాల వినయ్, తవక్కల్ పాఠశాలలో అబ్దుల్ అజీజ్, అల్ఫోన్సా పాఠశాలలో కరస్పాండెంట్ సిస్టర్ షీనా టామ్ ,పట్టణంలోని పలు కుల సంఘాల గౌరవాధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి సభ్యులు పిన్నింటి రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, బిజెపి కార్యాలయంలో సీనియర్ నాయకులు బంగారి వేణు,ఠాగూర్ స్టేడియం సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వారుమాట్లాడుతూ.....ఎందరో మహనీయుల త్యాగఫలితం గా వచ్చిన స్వతంత్ర ఫలాలను స్వార్థానికి కాకుండా, దేశ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ భారతదేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. వేడుకల సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థుల, నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకలలో ప్రెస్ క్లబ్ సభ్యులు,ఉపాధ్యాయులు నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు.

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్.ఈ మేరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో పాల్గొని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అర్హులైన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకే ప్రత్యేక పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారని అన్నారు ప్రత్యేక నిధులతో ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు ఇదే క్రమంలో అర్హులైన యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి పాటుపడడమే ధ్యేయమని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని ప్రజలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని సూచించారు అనంతరం కార్పొరేషన్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం గోదావరిఖని రీగల్ షూ మార్ట్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు అలాగే హమాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని ల జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు ప్రతి ఒక్కరు దేశభక్తితో మెలగాలని ఆయన సూచించారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బిల్డింగ్ ఓనర్స్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 15 హైదరాబాద్ బాలానగర్ అక్షయ్ ఎంక్లేవ్ బిల్డింగ్ ఓనర్స్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండస్ట్రీ అధ్యక్షుడు దిడ్డి ప్రభాకర్ హాజరయ్యారు.బిల్డింగ్ ఓనర్స్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నామ సుధాకర్ బాబు జి భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోటేశ్వరరావు శ్రీరాములు గౌడ్ ఇండస్ట్రీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 15 హైదరాబాద్ బాలానగర్ లో గల సేవాలాల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ హాజరయ్యారు. బండి రమేష్ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మన సాక్షి జర్నలిస్ట్ రాజగోపాల్ సేవాలాల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఏం రాజు నాయక్ పులియా వెంకటేష్ అశోక్ కిషన్ లక్ష్మణ్ కె కిషన్ పీరియా రాజు తిరుపతి హనుమంతు గౌడ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు అలుగు పోస్తున్న పేరూరు వాగు



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలంలోని పేరూరు గ్రామంలో రెండు రోజులనుండి కురుస్తున్న వర్షాలతో పేరూరు గ్రామంలో వాగు పొంగి అలుగు పోస్తున్న దృశ్యం

# ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి



మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్)మల్యాల మండలం ముత్యపేట గ్రామంలో శుక్రవారం ఉదయం సంత లక్ష్మీ అనే మహిళ ఇంటి వెనకాల పంట చేలలో కోతులను తరిమే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జగిత్యాల ఏరియా ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 15 హైదరాబాద్ నీరుకుళ్ళ గ్రామంలో ముదిరాజ్ వైస్ చైర్మన్ నీలం రాజు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముదిరాజ్ సంఘం వైస్ చైర్మన్ నీలం రాజు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కల కుమారస్వామి పిఎ సిఎస్ డైరెక్టర్ ఉడుత రాజేందర్ ఆర్షం కుమార్ స్వామి మానగాని సాంబమూర్తి కిన్నెర ప్రేమ్ చంద్ మానగాని రాజు న్యాతకాని ప్రదీప్ ఆర్షం పరమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జే ఏ సి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ జిల్లామంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికన్న ముందు బీసీ జేఏసీ నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ నాయుకులు మాట్లాడుతూ గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ లకు ఉద్యోగ , విద్య మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర అసెంబ్లీ లో అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసి రాష్ట్ర పతికి పంపి నెలలు గడుస్తున్న గౌరవ రాష్ట్రపతి బీసీ బిల్లులను ఆమోదించకపోవడం బాధాకరమని 42 శాతం బీసీ బిల్లును వెంటనే ఆమోదించి పార్లమెంట్ లో ఆమోదం పొంది రాజ్యాంగం లోని ఆర్టికల్ 9 లో చేర్చి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేవరకు బీసీ లందరూ రాజకీయాలకు అతీతంగా పోరాటలు చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మరియు పద్మశాలి సంఘం జిల్లా నాయకులు గజెల్లి వెంకటయ్య, నాయకులు రాళ్లబండి రాజన్న , గోపతి లక్ష్మణ్ , ఏ రాజేశం , సి హెచ్ రామస్వామి , పోషన్న , నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న నంది వనపర్తి సెక్రటరీ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీలత



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్, మల్ రెడ్డి రాం రెడ్డి, చల్లా నర్సింహా రెడ్డి చేతుల మీదుగా యాచారం మండలం ఎంపీ ఓ శ్రీలత,నందివనపర్తి సెక్రెటరీ శ్రీనివాస్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. మండల ప్రజలు, గ్రామస్తులు, వారికి ప్రశంసలు తెలుపుతున్నారు.



# ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో....




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ భవనం వద్ద జాతీయ జెండాను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ జాతీయ జెండా ఎగురవేసి పెద్దలు అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ గీతాలపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే జనగామ జిల్లాకు ఒక ప్రాముఖ్యత ఉందని,జిల్లాలో 12 మండలాలకు 11 మండలాలలో ఎలక్షన్ ఘనంగా నిర్వహించి ప్రమాణ స్వీకారాలు చేయడం జరిగిందని,అలాగే ఇంతవరకు గతంలో 1200 మంది సభ్యత్వాలు ఉండేవని అవి ఇప్పుడు కొత్తగా 1400 సభ్యత్వాలు అనగా మొత్తం 2600 సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు.మిగిలిన మండలం జనగామ మండలం కూడా ఎలక్షన్లు పెట్టి మొత్తం జిల్లా మొత్తం ఎలక్షన్లు అయినట్టుగా ప్రకటిస్తారని తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోపయ్య,ఛాంబర్ అధ్యక్షులు పోకల లింగయ్య,మాజీ ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు మహంకాళి హరిచంద్రగుప్త,జిల్లా కోశాధికారి బెజగం బిక్షపతి,పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు,రామినీ రాజేశ్వర్,రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్,పట్టణ యూత్ అధ్యక్షులు ఐతా శ్రీకాంత్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మంజునాథ్,గోడిశాల శివరామకృష్ణ,కందుకూరి కైలాసం,శ్రీనివాసు,అల్లాడి ప్రభాకర్,రేణిగుంట కృష్ణ లగిశెట్టి వీరలింగం వెంకటేశ్వర్లు,పూల్లూరు శ్రీనివాస్,తెరల నరసింహ రాములు పాల్గొన్నారు.

# తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి కి, శాలువా కప్పి ఘనంగా సన్మానించిన వెంకటేష్



మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 విజయభాస్కర్వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారి ఆధ్వర్యంలో చీఫ్ విప్ తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శు క్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీఫ్ విప్ తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారి సమక్షంలో చీఫ్ విప్ తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ద్యారపోగు వెంకటేష్ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

# 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా వేడుకలు (వి హెచ్ ఆర్ ఫౌండేషన్)



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని శు క్రవారంమున్సిపల్ కార్పొరేషన్ ఏరియా.పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ (వి హెచ్ ఆర్) ఫౌండర్ వ్యాల్ల హరీష్ రెడ్డి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జాతీయ జెండా ఎగరేసారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ అక్కడక్కడ ప్రత్యేకంగా జావిద్ భాష ఏరియా డివిజన్ పార్టీ నాయకులను కలిసి ఘనంగా పంద్రాగస్టు ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గోదావరిఖని పట్టణంలో జండా ర్యాలీ ఘనంగా నిర్వహించారు



# చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్,ముదిరాజ్ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూల బొకే ను అందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు కాకి నరసింహ ముదిరాజు,ఫ్యూచర్ సిటీ బేకర్ కంచ మాజీ డిప్యూటీ సర్పంచ్ జరుపుల రూప్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అవార్డు మరింత బాధ్యతలు పెంచింది...

## మల్దకల్ మండల ఇంచార్జ్ తహసిల్దార్ ఝాన్సీ రాణి

మన సాక్షిని గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 విజయ భాస్కర్మల్దకల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఝాన్సీ రాణి ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని వారు తెలిపారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీలో సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , విజయుడు, జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.




# పల్లె దవఖాన నందు స్వతంత్ర వేడుకలు...

మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 విజయభాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం లోని పాలవాయి గ్రామము లో పల్లె దవాఖాన దగ్గర 79 వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమం లో ఏఎన్ఎం లు మనోహరమ్మ ,పద్మమ్మ, పంచాయతీ కార్యదర్శి ఖాజమీర్, మాజీ సర్పంచ్ శివరామి రెడ్డి,మాజీ ఎంపిటిసి జీవన్ రెడ్డి,వన్ ఫర్ వన్ సంస్థ సభ్యులు హనుమన్న, మనోజ్, మరియు ఆశ వర్కర్స్ పద్మమ్మ,సరోజమ్మ, పీరమ్మ గ్రామస్తులు చింతలన్న అశోక్ లు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా 79 వ స్వాతంత్ర్య వేడుకలు





మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్)మల్యాల మండల వ్యాప్తంగా ఘనంగా 79 వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయలలో,వ్యవసాయ మార్కెట్ కమిటీ, విద్యాసంస్థల, రాజకీయ పార్టీ కార్యాలయాలలో, ప్రైవేట్ సంస్థలు,వివిధ కుల సంఘాలు, యువజన సంఘాలు,మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయలలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.




# బ్లడ్ క్యాంప్, ఉచిత కంటి వైద్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:వి ఆర్ వన్ పౌండేషన్ ఆధ్వర్యంలో జపాల గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మెగా బ్లడ్ డొనేషన్, ఉచిత కంటి వైద్యం క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు.20 మందికి కంటి ఆపరేషన్లు, 40 మందికి కంటి పరీక్షలు చేసి అద్దాలను అందిస్తామని అన్నారు. గుర్తించారు. గ్రామపంచాయతీకి బోనాల పండుగ సందర్భంగా 50 వీధి దీపాలను విరాళంగా ఇచ్చారు. కీర్తిశేషులు జపాల కరోబార్ నోముల జంగయ్య కూతురుకు విఆర్ వన్ ఫౌండేషన్ తరపున సుకన్య సమృద్ధి యోజన పథకం కింద 50వేల రూపాయలను డిపాజిట్ చేసి, వి ఆర్ వన్ ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు వి ఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి వి ఆర్ వన్ ఫౌండేషన్ సభ్యులు నోముల పరమేష్ ,అశ్వల బాల్ రాజ్, ఏ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.






## ఆపరేషన్ సింధూర్ జవాన్ రెడ్యా నాయక్ కి ఘన సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)భారతదేశ సరిహద్దులో నిరంతరం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, దేశ రక్షణ కోసం పాటుపడుతున్న మోకిల తాండ యువకుడు. ఆపరేషన్ సింధూర్ లో శంకర్‌పల్లి మండల మోకిల తండాకు చెందిన జవాన్ రెడ్యానాయక్ పాల్గొన్నారు. ఎన్ఎస్జి జమ్మూ కాశ్మీర్ జవాన్ ని 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మోకిల తాండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ప్యూరిఫైడ్ వాటర్ కోసం... 20వేలు అందజేసిన షాహాబుద్దీన్ ఖాన్

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ పెద్దపులి నాగారం



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా... షాహాబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ.... విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే... మంచినీటి సౌకర్యం ఉండాలి అంటూ.. ప్రస్తుతం ఉన్న వాతావరణం బట్టి మంచినీరు తాగకపోతే.. ఫుడ్ ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశాలు ఉంటాయి.. అలాగే వాంతులు విరోచనాలు కలిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి మంచి సంకల్పంతో పిల్లలందరూ ప్యూరిఫైడ్ వాటర్ తాగాలని ఒక మంచి నిర్ణయంతో.. అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క యువకుడు మన ఊరు మనబడి మన పిల్లలు అంటూ తమకు తోచిన సహాయం చేసినట్లయితే స్కూల్లో పిల్లలకి ఎంతో మేలు చేసే వాళ్ళమైతాం కాబట్టి అందరూ ఇలాంటి సేవాభావాలకు ముందుకు రావాలని తెలియజేస్తూ.. స్కూల్ యజమాన్యానికి.. ప్రధానోపాధ్యాయులు.. వెంకటయ్య గౌడ్ కి 20వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది కుండే కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో.. మంచి వాళ్ళను చూసి ఎన్నుకోవాలని తమ తమ తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని ప్రజల పట్ల ఆలోచన చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని నిత్యం ప్రజల్లో ఉండే మనిషిని స్థానిక సంస్థలలో ఎంచుకోవాలని ఇప్పటి నుండే విద్యార్థిని విద్యార్థులు కూడా రాజకీయాల పట్ల అవగాహన ఉండాలని మంచి నాయకుడు ఉంటేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని కుండే కుమార్ తెలియజేయడం జరిగింది. యొక్క కార్యక్రమంలో... స్కూల్ చైర్మన్ స్రవంతి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సందర్శించారు. నివాస ముంటున్న ప్రజలు ఇండ్ల లోపటికి వర్షపు నీరు వస్తున్నాయని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. తక్షణమే ప్రజల సమస్యను తీర్చాలని మున్సిపల్ కమిషనర్ యోగేష్ కు ఆదేశించారు. ఏఎంసి చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ఘనంగా జరిగిన స్వతంత్ర వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారంయాచారం మండల కేంద్రం లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేసిన బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. అమరవీరుల ఆశయాలను ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర ఉద్యమం గురించి ప్రజలను ఏకం చేసిన వివిధ రాజకీయ పార్టీలా నాయకులను ఉద్యమం లో పాల్గొన్న యువతను, మహిళలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకొని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, ఓబీసీ రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్ , మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు పాండు రంగా రెడ్డి , ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త , రవీందర్ గుప్త, సంతోష్ గుప్త , రామకృష్ణ,మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ ,ఉపాధ్యక్షులు విష్ణు రెడ్డి ,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు సపవత్ గణేష్ నాయక్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండా పురం నాగరాజు,కుంచారం సందీప్ రెడ్డి, పల్లపు రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సాగర సంగం ఆధ్వర్యంలో స్వతంత్ర వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సాగర సంఘము ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్.ఈ కార్యక్రమంలో నియోజవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎన్ను గోవర్ధన్ రెడ్డి, సంఘం అధ్యక్షులు సూరంపల్లి వంశీకృష్ణ సాగర్, గౌరవ అధ్యక్షులు, సూదం మల్లేష్ సాగర్, సూరంపల్లి ప్రభాకర్ సాగర్ ముత్యాల సత్యనారాయణ సాగర్, ప్రధాన కార్యదర్శి ముత్యాల సాయికుమార్ సాగర్, కోశాధికారి సూరంపల్లి నవీన్ సాగర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస సాగర్, రిక్కిం నరసింహ, కుని శెట్టి శేఖర్ సాగర్,సూరమోని సత్యనారాయణ సాగర్, ముత్యాల అశోక్ సాగర్,సూధం శ్రీనివాస్ సాగర్, సూరంపల్లి రాజు సాగర్, కూతురు శ్రీకాంత్ సాగర్, అందుగుల బాలరాజ్ సాగర్, మధు సాగర్, సూదం రవీంద్రసాగర్, సూరంపల్లి గణేష్ సాగర్, ముత్యాల మహేష్ సాగర్, కూనిశెట్టి మహేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టులో ఘనంగా 79 వ స్వాతంత్ర్య వేడుకలు

మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్)మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేవస్థానం కార్యాలయం వద్ద ఆలయ కార్యనిర్వహణధికారి శ్రీకాంత్ రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు,ఆలయ స్థానాచార్యులు, సిబ్బంది,సెక్యూరిటీ సిబ్బంది,హెూంగార్డ్స్, నాయి బ్రాహ్మణులు, పారిశుద్ధ సిబ్బంది మరియు ఆగమ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు సంఘ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.తెలంగాణ సాధించుకుంటే మన బతుకులు మారుతాయనే ఆలోచనతో ఆత్మ బలిదానం చేసుకున్న తన ఆత్మకు శాంతి చేకూరాలంటే విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రంగాలలో ఆదుకోవాలని అప్పుడే తన ఆత్మకు శాంతి కలుగుతుందని ప్రభుత్వము ఉచిత పథకాలను తగ్గించి అర్హత కలిగిన ప్రతి పేదవాడికి విద్యా వైద్యం ఉచితంగా అందిస్తే సరిపోతుందని అనవసరమైన ఉచిత పథకాలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్ధిరాములు,కోశాధికారి సాతెల్లి రాజు,యూత్ అధ్యక్షులు సరబోజు రాజు,చెల్లోజు నవీన్,సుత్తోజు వీరాచారి,కాసోజు సంతోష్,మద్దోజు గంగాభవాని,సంబోజు బ్రహ్మచారి,బండ్ల మల్లేశం సిద్దోజు రమేష్ మొదలగు కార్యకర్తలు పాల్గొని శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలను అంగరంగ మహా వైభవంగా నిర్వహించినారు

## రాజేంద్రనగర్ నియోజకవర్గం అంతటా ముప్వన్నెల పతాక రేపరేప



రాజేంద్రనగర్, ఆగస్టు 16 (మన సాక్షి గొంతుక): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఘనమైన వేడుకలో ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి సబ్బులు, యూనిఫాం, షూ, ఆయిల్, స్వెట్టర్, హ్యాండ్ గ్లౌజ్, రేడియం జాకెట్, రైన్‌కోట్లు పంపిణీ చేశారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.





కార్యక్రమంలో కమిషనర్ బి. శరత్ చంద్ర, ఏఎంసీ డి. చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, కాలనీ అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.శంషాబాద్‌లో ఘనోత్సవంశంషాబాద్ మున్సిపాలిటీలో ఉదయం నుంచే జెండా ఆవిష్కరణలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆర్‌జిఐఎ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సీఐలు బాలరాజ్, ప్రమోద్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలిపారు.సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకశంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ నేతలు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. కార్మికులకు, ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, ఆర్. యాదగిరి, నర్రగిరి, అన్యపు ప్రభు తదితరులు పాల్గొన్నారు.స్వాతంత్ర్యం కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాకుండా హక్కుల పరిరక్షణకు, కార్మికుల శ్రేయస్సుకు దోహదం చేయాలని పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం మన ప్రాధాన్యత అని ఆర్. యాదగిరి పేర్కొన్నారు. నర్రగిరి మాట్లాడుతూ ప్రజాసేవ ప్రతి సందర్భంలో కొనసాగాలని, ఈ వేడుకల ద్వారా సామాజిక చైతన్యం పెరుగుతుందని తెలిపారు.

మన సాక్షి
గొంతుక





# పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్యకి ఉత్తమ అవార్డు

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నందు పల్లి లో సేవలందిస్తున్న.. పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య కి ఉత్తమ అవార్డు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా.. అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తదితరులు ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని.. నందు పల్లి పంచాయతీ కార్యదర్శి ని అభినందించడం జరిగింది

# ఎల్వెర్తి ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి) శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శాంతి మాట్లాడుతూ చిన్నారి కృష్ణుల వేషధారణ, గోపికల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయని, తరగతుల వారీగా ఉట్టి కొట్టే పోటీలను అద్భుతంగా నిర్వహించామన్నారు. విద్యా సంబంధిత కార్యక్రమాలతో పాటు దైవ సంబంధిత కార్యక్రమాల ద్వారా పిల్లలకు ఆధ్యాత్మిక విలువలను పంచుతున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు పద్మ, యాదగిరిరావు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఏఈ చక్రపానికి.. ఉత్తమ అవార్డు



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం ఏఈ చక్రపాణి కి 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా.. మహేశ్వరం మండల కేంద్రంలో.. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే.. స్పందించి అధికారులను వెంటనే ఘటన స్థలానికి పంపించి.. విద్యుత్ సమస్యలు తీర్చడం పట్ల మహేశ్వరం ఏఈ చక్రపాణి కి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా.. ఉత్తమ అవార్డు పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వినం నరేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొని మహేశ్వరం ఏఈ చక్రపాణిని ప్రశంసించారు

## గుర్రంపోడు ఆదర్శ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య

# దినోత్సవ వేడుకలు





మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు ఆదర్శ పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా బూసిరెడ్డి ఫౌండేషన్ వారు 470 మంది విద్యార్థులకు షూస్,బెల్టు మరియు ఐడి కార్డ్స్ దాతృత్వంతో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ మంచి ఫలితాలు సాధించాలని తెలియజేశారు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు గత సంవత్సరం కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే ముగ్గురు విద్యార్థులకు వారి వంతుగా ఆర్థిక సహాయము చేస్తామని తెలియజేశారు అదేవిధంగా విద్యార్థులు ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని తెలియజేశారు మరియు క్రమం తప్పకుండా పాఠశాలకు కళాశాలకు హాజరైన విద్యార్థులను అభినందించి వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్మార్వో మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లుకు.. అడ్డుగా కరెంటు స్తంభం



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కల్వకుల్ గ్రామంలో.. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.. గత రెండు నెలల నుండి తన జాగలో.. కరెంట్ పోలు ఉంది అని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినప్పటికీ.. దానిని తీసివేయకపోవడంతో వేచి చూసిన అతను.. దాదాపు రెండు నెలలు ఆగిన వెంటనే.. ఇంకా ఎన్ని రోజులు కిరా ఇంట్లో ఉంటాము ఇందిరమ్మ ఇల్లు వచ్చింది కానీ కట్టుకోవాలంటే కరెంటు పోలో అడ్డంగా ఉంది అంటూ.. పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది... దీనిపై వెంటనే అధికారులు స్పందించి.. కల్వకోల్ గ్రామంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ తన స్థలంలో.. కరెంటు పోలు ఉండడంతో పనులన్నీ ఆగిపోవడం జరిగింది దయచేసి ఇప్పటికైనా మహేశ్వరం ఏ ఈ చక్రపాణి వెంటనే అధికారులని పంపించి కరెంటు స్తంభాన్ని తీసివేయాలని ఇందిరమ్మ లబ్ధిదారుడు వేడుకోవడం జరుగుతుంది




# టెన్త్ విద్యార్థులకు బయాలజీ రికార్డ్స్ అందజేత

ఆగస్టు 15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలోని కూరెళ్ళ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బయాలజీ ఉపాధ్యాయులు నిధాన్ పెల్లి సురేందర్ తన సొంత ఖర్చుల తో ఉచితంగా బయాలజీ రికార్డ్స్ అందజేశారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య, విద్యా కమిటీ చైర్మన్ స్వామి, పాధ్యాయులు మత్స్యగిరి, వెంకన్న, జానయ్య, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో పంద్రాగస్టు ను పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ వివిధ రకాల బహుమతులు అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులను చిన్నతనం నుంచే ప్రోత్సహించడం మంచిదని ఇప్పటినుంచి విద్యార్థులు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో, పంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్, ఉపాధ్యాయులు, ఇజ్జగిరి బాల్ లక్ష్మి ,జంగిలి స్వామి, మాజీ ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, ఇప్ప శ్రీధర్ రెడ్డి,ఇజ్జగిరి నరేష్, ఇజ్జగిరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో.. పేదలకు న్యాయం జరుగుతుంది...



(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం రాచలూరు గ్రామంలో... మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డైనమిక్ లీడర్ నరసింహ చారి ఆధ్వర్యంలో మరియు రాచులూర్ గ్రామ మాజీ సర్పంచ్ కమలమ్మ లక్ష్మయ్య చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది.. డైనమిక్ లీడర్ నరసింహ చారి మాట్లాడుతూ.. పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో అది ఇందిరమ్మ రాజ్యంలోనే.. సాధ్యమవుతుంది పేదల కళ్ళల్లో ఆనందం చూడడం మరియు అలాగే ఫ్రీ బస్సు మహిళలకు.. ఉచిత కరెంటు 500 కే గ్యాస్ రెండు లక్షల వరకు రుణమాఫీ. ఇలాంటి పథకాలు ఎన్నో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నప్పటికీ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ పేదలకు న్యాయం లేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి పని చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు ఇలాంటి ప్రయత్నాలు అన్నీ కూడా మానుకోవాలని పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ కొనసాగుతుందని డైనమిక్ లీడర్ నరసింహ చారి తెలియజేశారు

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో పంద్రాగస్టు ను పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ వివిధ రకాల బహుమతులు అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులను చిన్నతనం నుంచే ప్రోత్సహించడం మంచిదని ఇప్పటినుంచి విద్యార్థులు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని , గ్రామంలో ప్రతి ఒక్కరు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని,అన్నారు ఈ కార్యక్రమంలో, పంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్, ఉపాధ్యాయులు, ఇజ్జగిరి బాల్ లక్ష్మి ,జంగిలి స్వామి, మాజీ ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, ఇప్ప శ్రీధర్ రెడ్డి,ఇజ్జగిరి నరేష్, ఇజ్జగిరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని మరవద్దు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని మరవద్దని ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా స్ఫూర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించి, మాట్లాడుతూ....ఎందరో మహానుభావులు యోధుల పోరాటంతో మనకు స్వాతంత్రం లభించిందని,79 ఏండ్ల స్వతంత్ర భారతంలో దేశం ఇతర దేశాలతో పోటీపడుతూ అభివృద్ధిలో అగ్రగామిగా ఉంటూ, ప్రపంచంలోనే భారతదేశనికి ఒక గుర్తింపు ఉందన్నారు.ముఖ్యంగా నేటి యువత పాశ్చాత్తా సంస్కృతి మాయలో పడి మన కట్టుబాట్లు ఆచార వ్యవహారాలను పక్కన పెట్టడం దురదృష్టకరమని, పశ్చాత సంస్కృతికి దూరంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు వాట్సప్ తక్కువగా ఉపయోగించాలని,తెలియని నంబర్లతో ఫోన్లో డబ్బులు వస్తాయంటే నమ్మడం,తెలియని లింకులని క్లిక్ చేయడంతో సైబర్ నేరగాళ్లు మన ఖాతాలను లూటి చేస్తున్నారని,ప్రజలు వీటికి దూరంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గత 20 ఏండ్లుగా జెండా పండుగ రోజు జాతీయ పతాకం ఎగరవేయడమే గాక, ప్రతి ఒక్కరికి జాతీయత దేశభక్తి గూర్చి వివరిస్తూ, జాతీయ పతాకాలు పంపిణీ చేస్తున్న స్ఫూర్తి యూత్ సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్సై లు రామకృష్ణ, నాగరాజు,చందర్ సింగ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీయుడబ్ల్యూజే హెజ్ 143 అధ్యక్షులు,యూత్ వ్యవస్థాపకులు సూరమోని సత్యనారాయణ,యూత్ ఇంచార్జి సురమోని బాబు సాగర్ స్ఫూర్తి సీనియర్ నాయకులు దానం సాయికుమార్,బుద్ధి దీపక్ కుమార్,గడ్డమీది శివ గౌడ్, మారమోని రామకృష్ణ యాదవ్,గొట్టం మధుకర్,వెంకటేష్ సీనియర్ జర్నలిస్టులు పంది వెంకటేష్,సందీప్,హనుమంతు సుదర్శన్,బస్వాపురం దశరథ నాయకులు ముత్యాల మహేందర్,రాజేందర్,లతీఫ్ ముదిగొండ అజయ్,సోప్పరి లక్ష్మణ్,టీ.కృష్ణ,పడగాల దశరథ,మడుపు గోపాల్,బస్వపురం అశోక్,వీరచారి,బస్వాపురం కృష్ణ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ చనమల్ల యాదవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ తమ పదవి కాలం ముగిసిన నేపథ్యంలో మరో ఆరు నెలలు పదవి బాధ్యతలు పొడిగించి, రైతులకు సేవ చేసే అదృష్టం కల్పించడం సంతోషించ దగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ పామనుగుండ్ల వెంకన్న,డైరెక్టర్లు పొనుగోటి అర్జున్ రావు, కొమ్ము సుదర్శన్, గుండగోని సత్యనారాయణ, వెలుగు సంధ్య సత్యనారాయణ,పాలడుగు సువార్త గిరి, సాయి కుమార్, శంకర్ రమేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బస్తీ విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ

# ఏఈని కలిసిన యువ నాయకుడు



మన సాక్షి గొంతుక. రాజేంద్ర నగర్ శంషాబాద్ మున్సిపాలిటీ లోని 8వ వార్డు యువ నాయకుడు తోకల మురళి కృష్ణ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌ను కలిశారు. పోచమ్మ బస్తీలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, తరచూ విద్యుత్ నిలిచిపోవడం, తీగలు తెగిపడటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఈ సందర్భంగా వివరించారు.ముఖ్యంగా రాత్రివేళల్లో సమస్య మరింత ఎక్కువై ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే బస్తీలోని పురాతన విద్యుత్ స్థంభం విరిగి ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఏఈ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై ఏఈ స్పందిస్తూ “సమస్యను గమనించాం. త్వరలోనే కొత్త స్థంభం ఏర్పాటు చేసి, తీగల మరమ్మతులు చేస్తాము” అని హామీ ఇచ్చారు.మురళి కృష్ణ మాట్లాడుతూ“ప్రజల భద్రత కోసం, విద్యుత్ సరఫరా సజావుగా కొనసాగేందుకు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలి. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తాను” అని తెలిపారు.స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, సమస్య పరిష్కారం త్వరగా జరిగేలా చూడాలని కోరుకున్నారు.

మన సాక్షి
గొంతుక
శనివారం 16
ఆగస్టు 2025

# మహేశ్వరం మాడల్ స్కూల్ చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ,ఆగస్టు 15:)రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి.జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది.ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను,అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.గ్రామాణాభివృద్ధి,అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు,సివిల్ సప్లయ్,వైద్యఆరోగ్య శాఖ,విద్యాశాఖ,అగ్నిమాపక,ఐసిడిసి శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు,గ్రామాణాభివృద్ధి,వ్యవసాయం,ఉద్యానవన,పౌర సరఫరాలు,విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు.ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి ( డిపిఆర్ఓ ) పి.సి.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్),లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్),ఇతర జిల్లా అధికారులకు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.పదవ తరగతి,ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.కె.జి.బి.వి.స్కూల్ ఆమన్ గల్, మోడల్ స్కూల్ మహేశ్వరం,ఎ.వి.న్ ఇంటర్నేషనల్ స్కూల్, హయాత్ నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్ గుల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,వీర్లపల్లి శంకర్,టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి,జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి సంగీత,కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది,ప్రజలు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు...

# ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.





రంగారెడ్డి,ఆగస్టు 15(మన సాక్షి గొంతుకరంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి.జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది.ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను,అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.గ్రామాణాభివృద్ధి,అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు,సివిల్ సప్లయ్,వైద్యఆరోగ్య శాఖ,విద్యాశాఖ,అగ్నిమాపక,ఐసిడిసి శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు,గ్రామాణాభివృద్ధి,వ్యవసాయం,ఉద్యానవన,పౌర సరఫరాలు,విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు.ఉత్తమ సేవలు



అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి (%ఞూ=ూ%) పి.సి.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్),లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్),ఇతర జిల్లా అధికారులకు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.పదవ తరగతి,ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.కె.జి.బి.వి.స్కూల్ ఆమన్ గల్, మోడల్ స్కూల్ మహేశ్వరం,ఎ.వి.న్ ఇంటర్నేషనల్ స్కూల్, హయాత్ నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్ గుల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,వీర్లపల్లి శంకర్,టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి,జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి సంగీత,కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది,ప్రజలు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు...



# డివిజన్ కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 15, (మనసాక్షి గొంతుక) : 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు డివిజన్ కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య జెండా ఆవిష్కరణ చేయగా మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్ పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ వెంకన్న, ఏసీపీ కార్యాలయంలో ఏసిపి భీమ్ శర్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయశ్రీ, పోలీస్ స్టేషన్ లో సీఐ వేణు, పిఎసిఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. డివిజన్ కేంద్రంలోని కోర్టు ఆవరణలో 79వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. స్టేషన్ ఘన్‌పూర్ కోర్టు ఆవరణలో ఇంచార్జీ జడ్జి శశి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జడ్జి శశి మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్, జాయింట్ సెక్రటరీ గుర్రం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



ఆగస్టు 15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సారథ్యంలో నూతన పార్టీ కార్యాలయాన్ని డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అలాగే ఆలేరు మాజీ శాసనసభ్యులు బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డిల చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య,కోరే వెంకన్న,యాస ఇంద్రారెడ్డి, రవీందర్ గౌడ్,దశరథ గౌడ్,కోరే బిక్షపతి,యాస కవిత,బీసు ధనలక్ష్మి,సోలిపురం అరుణ, అబ్బ సాయిలు,అజీముద్దీన్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ఉత్తమ ఆర్ఐ గా అవార్డు అందుకున్న మల్లికార్జున్ రావు



ఆగస్టు15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల ఎమ్మార్వో ఆఫీస్ లో విధులు నిర్వహిస్తున్న ఆర్ ఐ ఏదుగానే మల్లికార్జున్ రావు ఉత్తమ ఆర్ఐగా ఎంపికైన సందర్భంగా

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ ఆర్ఐగా అవార్డు గ్రహీత మల్లికార్జున్ కు అలాగే ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నరేష్ లకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు, ఈ గౌరవాలను అందుకున్న ఇద్దరికీ ఎమ్మార్వో లావణ్య, ఎంపీడీవో రాములు నాయక్ , డిప్యూటీ తాసిల్దార్ షఫీఉద్దీన్, ఎంపీఓ పద్మావతి,పలువురు ఎమ్మార్వో ,ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు,

## జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ముప్పై ఐదు వేల

# రూపాయల మైక్ సెట్ అందజేత



మన సాక్షి గొంతుక, షాద్‌నగర్‌కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మీటింగులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిరోజు ప్రార్థనల కోసం మైక్ సెట్ అవసరం ఉందని ఉపాధ్యాయులు గుర్తించారు. ఈ విషయాన్ని మాజీ ఎంపిటిసి పసుల మల్లేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన విద్యార్థుల సౌకర్యార్థం ముప్పై ఐదు వేల రూపాయల వ్యయంతో నూతన మైక్ సెట్‌ను పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "ప్రతిరోజు నిర్వహించే సమావేశాలు, ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తేవడానికి తోడ్పడతాయి. ఈ మైక్ సెట్ తో మా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా జరుగుతాయి. విద్యాభివృద్ధి పట్ల పసుల మల్లేష్ యాదవ్ చూపిన ఉదారత ప్రశంసనీయం" అన్నారు.మాజీ ఎంపిటిసి పసుల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ "గ్రామంలోని పిల్లలు మెరుగైన సదుపాయాలతో చదువు కొనసాగించాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో కూడా విద్యారంగం అభివృద్ధి కోసం సహకారం అందిస్తాను" అని తెలిపారు.మండల ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ "గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావడం సంతోషకరం. మల్లేష్ యాదవ్ అందించిన మైక్ సెట్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది" అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్లికర్ నవీన్ కుమార్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ సర్పంచ్ జగదీష్, మాజీ ఎంపిటిసి పసుల నరసింహ, మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ గౌడ్, వార్డు సభ్యుడు కృష్ణ, పాలది శ్రీను, మామిడి యాదయ్య, బండారి దశరథ, అంజయ్య, నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం చేస్తున్న

# అమ్మ ఆదర్శం యూత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి:మంచిర్యాల, ఆగస్టు 15 యాక్సిడెంట్ జరిగి లేవలేని పరిస్థితి, నడవలేని స్థితి లో ఉన్న రామన్ కాలనీ కీ చెందిన సునార్కర్ మల్లేష్ తన పరిస్థితి గురించి అమ్మ ఆదర్శం యూత్ సంస్థ కు తెలియజేశారు.అమ్మ ఆదర్శం యూత్ దాతల సాయం తో స్పందించి మల్లేష్ కు ట్రీట్మెంట్ కోసం 9000రూపాయలు అమ్మ ఆదర్శం యూత్ వ్యవస్థాపకులు బండారి రవికుమార్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమం లో సభ్యులు పెరుగు వెంకటేష్,ఎనగందుల రజనీకాంత్,బోర్లకుంట వేణు,పెండం రాజేష్,గయాజ్, శ్రీశాంత్, అఖిల్, మోహన్ లు పాలుగోన్నారు.

# అంబేద్కర్ ఎదుట... పంద్రాగస్టు వేడుకలు

## పెద్దపులి నాగారం గ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ ఎదుట.. జాతీయ జెండా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆవిష్కరణ.. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు సభ్యులు యువ నాయకులు వివిధ సంఘాల నాయకులు పెద్దలు చిన్నారులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## నిండుకుండలా పొంగిపొరలుతున్న

# కోళ్లపడకల్ పతేసాగర్ చెరువు

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలో.. పతేసాగర్ చెరువును రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ,ప్రభాకర్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య శుక్రవారం సందర్శించారు.ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో చెరువులు నిండుకుండలా ఉన్నాయా, వారు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్శనలో చెరువుల గట్టుల బలపాటు,నీటి ప్రవాహ మార్గాలు,చెరువు లోతు,అదనపు నీరు వెళ్ళే సౌకర్యాలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. స్థానిక రైతులు,గ్రామ పెద్దలు ఈ నీటి నిల్వ వలన పంట సాగుకు ఉపయోగం అవుతుందని,భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని తెలియజేశారు.అధికారులు చెరువుల సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# శంకర్‌పల్లిలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మున్సిపల్, మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సురేందర్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, ఎల్వెర్తి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ కార్యదర్శి ఉమ, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏఎంసి చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, అరుణోదయ క్లబ్ వద్ద అధ్యక్షుడు పాండురంగారెడ్డి, రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద ప్రముఖ న్యాయవాది మహేష్ సింగ్, రేవతి హై స్కూల్ లో కరస్పాండెంట్ శ్రీనివాసరావు జాతీయ జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మహారత్న కంపెనీలకు దీటుగా సింగరేణి



మన సాక్షి గొంతుగా ప్రతినిధి: మందమర్రి, ఆగస్టు 15. 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, మందమర్రి ఏరియా సేవ అధ్యక్షురాలు స్వరూప రాణి దేవేందర్ హాజరయ్యారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముందుగా అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.భారతీయులుగా మనం ఎంతో గర్వ పడే విధంగా నేడు భారతదేశం ప్రపంచ దేశాలలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని, మన సింగరేణి సంస్థ కూడా ఇంత వరకు అనేక ఒడిదుడుకులు అధిగమించి ఇప్పుడు స్థిరత్వం తో ముందుకు అడుగు వేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గత 11 సంవత్సరాల కాలంలో దేశంలోని ఇతర బొగ్గు కంపెనీల కన్నా మిన్నగా వృద్ధిని సాధిస్తూ మహారత్న కంపెనీలకు దీటు గా నిలుస్తుందన్నారు.ఈ ఆర్థిక సంవత్సర ఆరంభంలో మార్కెట్ మనకు అనుకూలముగా లేకపోయినప్పటికి అంతర్జాతీయ మార్కెట్ లో బొగ్గు ధర పెరగడం మనకు శుభసూచికం అన్నారు. బొగ్గుకు డిమాండ్ పెరగడం వల్ల మార్కెట్ లోని వినియోగదారుల దృష్టి సింగరేణి పై పడిందని, తద్వారా మన బొగ్గుకు డిమాండ్ పెరిగిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు.అనంతరం ఏరియాలోని 11 మంది ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రం బహుమతులు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి హై స్కూల్ విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.డ్యూటీ నిర్వహణలో అందరూ నిబద్ధతతో వ్యవహరించి, తమ కర్తవ్యాన్ని సరిగా నిర్వహిస్తూ మన కన్న తల్లి " సింగరేణి మాత" పురోభివృద్ధికి అందరూ కృషి చేస్తూ మన మందమర్రి ఏరియాని లాభాల బాటలో నడపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్ సివిల్ ఎస్ ఈ రాము, సీనియర్ పి.ఓ శంకర్, జి.ఎం కార్యాలయ సీనియర్ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

# ఘనంగా బాలికల పాఠశాల లో స్వతంత్ర వేడుకలు.



మనసాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 విజయభాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో స్వతంత్ర వేడుకల సందర్భంగా.. పాఠశాల ప్రిన్సిపాల్ రాజనందం సార్ కి ఘనంగా ఉపాధ్యాయులు బృందం చిత్రపటం అందజేసి చాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా రాజనందం సారు మాట్లాడుతూ.. నా తోటి ఉపాధ్యాయ బృందం నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యార్థి విద్యార్థుల నుంచి నాకు గౌరవం దక్కింది అంటే దానికి నేను సంతోషిస్తున్న అన్నారు. అలాగే మన పాఠశాలల్లో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఒక్కొక్కరికి5000/- రూపాయలు చొప్పున బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.మరియు విద్యార్థులను ప్రమాణాల ద్వారా మంచిగా పరీక్షలు రాసినవరీ కి మంచి మార్పులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానం చేయడం జరిగింది. ఇంకా ముందు ముందు మన పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదివి మంచి మార్కులు సంపాదించినట్లు అయితే అలాగే మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ప్రియమైన విద్యార్థుల వారి తల్లిదండ్రులను తోటి ఉపాధ్యాయు లను ఆయన కోరారు.

# శ్రీ సాయి సేవ సమితి ఆధ్వర్యంలో బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ



ఆగస్టు15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో శ్రీ సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి ఆధ్వర్యంలో తాజా మాజీ ఆలేరు శాసనసభ్యులు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్మికులకు,ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి 50 కిలోల చొప్పున బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజాసేవలో ముందుకు దూసుకెళ్తూ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య,యాస ఇంద్రారెడ్డి, యాస కవిత, సోలిపురం అరుణ, కోరే వెంకన్న, గడ్డం దశరథ గౌడ్, కోరే బిక్షపతి, అబ్బ సాయిలు, అజీముద్దీన్ ,బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# జిల్లా ఉత్తమ వైద్యురాలిగా డాక్టర్ చైతన్య సుధా



మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 15 : 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లాలో ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు ప్రధానం చేశారు . కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల నిపుణురాలు డాక్టర్ చైతన్య సుధా ఎంబిబిఎస్.డీజీవో కి ఉత్తమ వైద్యురాలు అవార్డును ప్రధానం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యధిక ప్రసవాలు చేసి పేద ప్రజల మన్ననలు అందుకని జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేసిన ఈ వైద్యురాలు జగిత్యాల జిల్లా ఉత్తమ డాక్టర్ అవార్డును తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకోవడం పట్ల కామాఖ్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ట్రెజరీ శ్రీగద్దె నరహరి సంతోషం వ్యక్తం చేశారు.

# వివేకానంద విద్యాసంస్థలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



మనసాక్షి గొంతుక ప్రతినిధి,సుల్తానాబాద్/పెద్దపల్లి జిల్లా: – సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద విద్య సంస్థలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ డైరెక్టర్ ఉమారాణి, డైరెక్టర్ భూసారపు రవీందర్ , మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నతమైన స్థానాలకు వెళ్ళాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయి కిరణ్ వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా నాట్యమండలి జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి:



ఆగస్టు 15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో ప్రజానాట్య కళామండలి జిల్లా మూడవ సభ కరపత్రాల విడుదల చేస్తూ ఈనెల ఆగస్టు 20, 21వ నాడు రామన్నపేటలో ప్రజాకవి సుద్దాల హనుమంత్ కళ ప్రాంగణంలో నిర్వహించే ప్రజా నాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహా సభలకు కళాకారులు, రచయితలు, కళాబిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా నాట్యమండలి జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహా సభల ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా సభలను సందర్భంగా నిర్వహించే జానపద, వీధి నాటకోత్సవాలను తిలకించి కళాకారులను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి మండల అధ్యక్షుడు సంఘపాక స్వామి, కార్యదర్శి ఎలంకీ స్వామి, ప్రజా నాట్య మండలి మాజీ డివిజన్ కార్యదర్శి ఎలిమినేటి నాగేష్ ,ప్రజా సంఘాల నాయకులు వేముల బిక్షం, రచ్చ గోవర్ధన్, నోముల స్వామి, కందిడి అనంత రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, కరుపాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు.



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ మరియు వారి స్నేహితులు కన్నె అశోక్, కుక్కల కిషన్, లు కలిసి విద్యార్థులకు యూనిఫామ్, టై బెల్ట్, మరియు షూ అందజేయడం జరిగింది. అలాగే వారు మాట్లాడుతూ మేం చదువుకున్నటువంటి పాఠశాలలో విద్యార్థులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకొని గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు మించి ప్రభుత్వ పాఠశాలలో విద్య చాలా బాగుంటుందని మరియు విద్యార్థులకు అన్ని విధాలుగా బాగుంటుందని అన్నారు. అలాగే దేశ భవిష్యత్తు కూడా విద్యార్థుల చేతులలోనే ఉంటుందని తెలియజేశారు. అలాగే ముందు ముందు వారి తరుపున పాఠశాలకు విద్యార్థులకు ఇంకా సహాయ పడుతామని అన్నారు. విద్యార్థులకు అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయులు వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన గిద్దెల రమేష్


మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించాలని మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ జెడ్పిహెచ్ఎస్ పడమటి కేశవపూర్ పాఠశాలలో పదో తరగతి చదివిన హర్షవర్ధన్ కు 548 మార్కులు రావడంతో ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు, ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు. ఉన్నంత చదువులు చదివి, ఉన్నంత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.



# పెరిక సంఘం వద్ద జెండా ఆవిష్కరించిన దాచేపల్లి మల్లేష్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం వద్ద జాతీయ జెండా ను అధ్యక్షుడు దాచేపల్లి మల్లేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రజలకు 79వస్వతంత్రదినోత్సవశభాకాంక్షలుతెలియజేశారు.సత్యనారాయణ,బాల రాజు,శ్రీధర్,హరి,ఆంజనేయులు ,అనిల్ కుమార్ ,నాగేష్, వెంకటేష్, సిద్ధులు ,కంఠం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రాజు స్వామి జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆలయ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, దయాకర్ రాజును స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ కమిటీ సభ్యులు దయాకర రాజుకు 53వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దయాకర రాజు స్వామి మాట్లాడుతూ స్వామి వారి దయతో గ్రామ, మున్సిపల్, మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు చెప్పారు.

## బోనకల్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు ఘనంగా
# స్వతంత్ర దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలో గల స్థానిక ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాలు వద్ద 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత సైన్యంలో సేవలు అందిస్తున్న అంతోటి తిరుపతిరావు,తోటపల్లి పోతయ్య పాల్గొని మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణార్పణలతో ఎందరో మహానుభావుల కృషి ఫలితంగా సిద్ధించిన ఈ స్వాతంత్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అందరూ ఒకరి పట్ల ఒకరు సోదర భావంతో కలిసి ఉండాలని దేశం పట్ల దేశ ప్రజల పట్ల సేవానేరధితో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో అంతోటి అంజయ్య, మంద అశోక్ మన సాక్షి గొంతుక మధిర ఆర్సి ఇంచార్జ్, అంతోటి ముత్తుస్వామి,మంద నాగరాజు, దాసరి కుమార్,అంతోటి ఆది, తేళ్లూరి రమేష్,మంద పుల్లమ్మ, మోదుగు మరియమ్మ, విద్యార్థులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 79వ
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




మన సాక్షి గొంతుక జగిత్యాల ఆగస్టు 15: జగిత్యాల జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇట్టి వేడుకలకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింప జేశాయి. పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకలల్లో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,స్థానిక ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు,సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు,ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క చొరవతో
# 30 లక్షల సాయం



మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మరియు రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ లు సీఎం సహాయనిధిని పేదలకు ఒక వరంగా అభివర్ణించారు. గౌరవ డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క చొరవతో బోనకల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద 19 గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులకు రూ. 30 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ సీఎం సహాయనిధిని పకడ్బందీగా అత్యంత పేదలకు నిరుపేదలకు అందిస్తున్నారని తెలిపారు. బోనకల్‌కు చెందిన భూక్యా చిన్ని షేక్ సహీనా గంగుల లక్ష్మీతో పాటు ఇతర లబ్ధిదారులకు రూ. 30 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.కార్యక్రమంలో గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరీదు శ్రీనివాసరావు అంతోటీ వెంకటేశ్వర్లు యార్లగడ్డ శ్రీనివాస్ భూక్యా భద్రు నాయక్ ఆళ్ళ నాగరాజు ఉమ్మినేని రమేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరుశురాముడు కి ప్రశంస పత్రం అందజేసిన అధికారులు



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతిని ధి ఆగస్టు 15 విజయభాస్కర్జోగులాంబ గద్వాల జిల్లాలఆగస్టు 15, 2025. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గద్వాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరుశురాముడు కి ప్రశంస పత్రము ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విజయుడు మరియు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అడిషనల్ కలెక్టర్ అందించడం జరిగింది ఈ సందర్భంగా లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ సంస్థ యొక్క సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ గుర్తించి నాకు ప్రశంస పత్రం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉన్నత అధికారుల చేతుల మీదుగా ఇవ్వడం నాకు చాలా ఆనందంగా ఉంది అని తెలియజేశారు. ఇంకా అనేక సేవా కార్యక్రమాలు జిల్లా ప్రజలకు అందజేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



# శివాజీ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

ఆగస్టు 15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన యూత్ అధ్యక్షులు మజ్జిగ నరేష్,ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న
# మంచిర్యాల సిఐ ప్రమోద్ రావు

మన సాక్షి గొంతుక: మంచిరియల్ జిల్లా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన భారత స్వాతంత్ర వేడుకల్లో మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోదరావు ఉత్తమ ఉద్యోగి అవార్డు కు ఎంపిక ఆయ్యారు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి భాస్కరరావు, చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు వీధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు చేసినందుకు గాను ఈ యొక్క అవార్డు నాకు రావడం చాలా గర్వకారణంగా ఉందని పట్టణ సిఐ ప్రమోదరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయనను పలువురు అధికారులు అభినందించారు

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం
# అందుకున్న కొత్త వెంకటేశ్వరరావు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ చేత ఉత్తమ సహాయ సంక్షేమ అభివృద్ధి అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న ఏ ఎస్ సి డి ఓ మధిర డివిజన్ అధికారి కొత్త వెంకటేశ్వరరావు. మదిర డివిజన్ పరిధిలో గల హాస్టల్లో సహాయ సంక్షేమ అధికారిగా ఎంతో కృషిచేసి విద్యార్థుల చదువుల పట్ల ఆరోగ్యం పట్ల ఇంకా అనేక విధాలుగా ర్యాంకులు సాధించడానికి వారికి సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థానాలలో ఉంచినందుకు గాను కొత్త వెంకటేశ్వరరావుకి ఈ ప్రశంసా పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మధిర డివిజన్ పరిధిలో గల హాస్టల్స్ వార్డెన్స్ అందరి తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా
# జెండా ఆవిష్కరణ...



మన సాక్షి గొంతుక /తొర్రూర్ ఆగస్టు 15.తొర్రూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..బ్రిటిష్ పాలకుల వందల ఏళ్ల బానిసత్వం నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అందుకే దేశం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది. స్వాతంత్ర భారతావని పలు రంగాల్లో సాధించిన పురోగతిని స్మరించుకుంటూ, భారత దేశ పౌరులు ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొంటున్నారని అన్నారు,ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ, వైస్ చైర్మన్,డైరెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ చాంపియన్ స్కూల్లో 79 వ స్వాతంత్ర
# దినోత్సవం వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడ్ మండల కేంద్రం లోని లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్స్వవాన్ని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రామాలతో విద్యార్థులు అలరించారు. వివిధ జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సంరయోధుల త్యాగఫలం ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని అన్నారు. రేపటి భారత దేశ బవిష్యత్తు నేటి బాలల మీద ఆధారపడి ఉంది కావున పిల్లలందరూ క్రమశిక్షణ మరియు విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ దేశ భక్తిని అలవరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, నిర్వాహకులు రొండి వెంకన్న, అతిథి శ్రీ జాల యాదయ్య మరియు ఉపాధ్యాయులు కడారి స్వామి, బండారు ఉపేందర్, నవీన్, నరేష్, పిల్లి పరిమళ, చంద్రకళ,రమాదేవి జిన్ని, సుబ్బి, జ్యోత్స్న, అఖిల, హసీనా, సోనాలి, జ్యోతి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మరియమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన
# కాంగ్రెస్ నాయకులు.



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ రావినూతల ఎస్సీ కాలనీలో సిగ మరియమ్మ భౌతిక కాయానికి మండల కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు ఘన నివాళులర్పించారు. వారి మృతి బాధాకరమని,వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని,వారి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరారు. ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వారి వెంట ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు శీను నాయక్, బేడ బుడగ జంగాల మండల అధ్యక్షుడు శ్రీపాటి నాగరాజు, సీనియర్ నాయకులు ఆవునూరి సత్యనారాయణ,తాళ్లూరి డేవిడ్, తాళ్లూరి రాంబాబు,జార్జ్, బూసిపోగు ఏలియ,యువజన కాంగ్రెస్ నాయకులు ఇండ్ల నాని,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# సహకార సంఘాలను పొడగించడం హర్షనీయం...



మన సాక్షి గొంతుక/ తొర్రూరు ఆగస్టు 15.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని తొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట పిఎసిఎస్ పాలకవర్గ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ హరి ప్రసాద్ మాట్లాడుతూ..ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడగించడంతో రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఆర్థిక , ఆర్థికేతర ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు కె.జనార్ధన్ రాజు, ఉపేందర్ రెడ్డి,టీకు నాయక్, బానోత్ వెంకన్న,బాలు నాయక్, పాపిరెడ్డి, అన్నపురం రవి, యనమల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 15 :కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో 13వ వార్డులో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వార్డు ప్రజలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితమే మనకు ఈ స్వాతంత్రం సిద్ధించిందని కావున ప్రతి ఒక్కరు ఆ త్యాగధనుల అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు 13 వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ నాయకులు మ్యాకల నర్సయ్య ఎడ్ల రమేష్ రేంజర్ల కళ్యాణి ఆర్ పి జి వనిత వోలేపు రమ పురాణం మణెమ్మ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు స్థానిక వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు...

మన సాక్షి గొంతుక / తొర్రూర్ ఆగస్టు 15. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ, మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి,అనంతరం పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో తొర్రూర్ మండల, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ,ఫ్యాక్స్ డైరెక్టర్లు, సోషల్ మీడియా నాయకులు ,యూత్ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## పోటీ పరీక్ష విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న ఎస్సై ఎం రమేష్ కుమార్


మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ ఎర్రుపాలెం మండల కేంద్రంలో నవతరం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈరోజు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎస్సై ఎం రమేష్ కుమార్ మరియు నవతరం గౌరవ పెద్దల ద్వారా బహుమతి ప్రధానం చేయడం జరిగింది.మొదటి బహుమతి విజేత జి ఆదిత్య భాస్కర స్కూల్,రెండవ బహుమతి టి లక్ష్మి కళ్యాణి ఎస్ జె కే ఆర్ ఎం కాలేజ్ మరియు మూడో బహుమతి విజేత భువనేశ్వర్ రెడ్డి భాస్కర మీనవులు ఈ యొక్క కార్యక్రమంలో నవతరం గ్రూపు గౌరవ అధ్యక్షులు దోమలు సామెల్,అధ్యక్షులు కోటా లోకేష్ ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు,ట్రెజరర్ సగ్గుర్తి ముత్యాలరావు మరియు భాస్కర స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, సత్తు వెంకటరమణ రెడ్డి, పందిరి కృపేష్, ఎరుపుల చంద్రయ్య, మంద సుధాకర్, చిలక బుగ్గ రాములు, కానుగుల మహేష్ ,కర్నాటి రమేష్ గౌడ్ , చీరాల రమేష్, పాచ్య భాష, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో పెంకుటిల్లు.....



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి గ్రామంలో తంగళ్ళపల్లి బ్రహ్మచారి ఇల్లు పూర్తిగా శిధిలావస్థకు చేరింది.పై కప్పు అసంపూర్తిగా ఉండడంతో పాటు పాక్షికంగా కూలి ఉన్నది.అకాల వర్షాల నేపథ్యంలో ఇల్లు మొత్తం కూలిపోయి ఇట్టి ఇల్లు ప్రక్కన ఉన్న నిడిగొండ భాస్కర్ ఇల్లుపై పడే అవకాశం ఉన్నది.అలా జరిగితే ఆస్తినష్టం తో పాటు ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుంది.కావున అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని భాస్కర్,స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టం జరగక ముందే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భాస్కర్ కోరారు.




## మాటూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్,షూ పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్/ఆలేరు: మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తుడు మంతపురి నవప్రసాద్ వారి తండ్రి స్వర్గీయ మంతపురి ఉప్పలయ్య జ్ఞాపకార్థం మాటూర్ అంగన్వాడీ, ప్రాథమిక,ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ భోజన ప్లేట్లను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుగ్యాల లోకేష్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి,అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ప్రభుత్వ బడిలోనే ఉన్నారని,వీరి బోధనతో మాటూర్ విద్యార్థులు వరుసగా పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులవుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు ప్రభుత్వ బడిలోనే తమ విద్యార్థులను చదివించాలని తెలిపారు.ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు తమ దాతృత్వం చాటుతూ ప్లేట్స్ పంపిణీ చేసిన మంతపురి నవకుమార్ కు మరియు షూ సమకూర్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎపిపిసి చైర్మన్ సూదగాని భవిత,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,ఆర్.శ్రీదేవి, యన్.శ్రీదేవి,ఇల్లెందుల నరేందర్,యం.గోవర్ధన్ , ప్రైమరీ స్కూల్ హెచ్ యం రమేష్ ,నీలిమ, గ్రామస్తులు,యువత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమ అనంతరం అందరికీ మిఠాయి పంచారు.



## ప్రజా భవన్ లో జాతీయ పథకాన్ని ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని 79వ స్వాతంత్ర దినోత్సవాని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా పతాక ఆవిష్కరణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్, తక్కెళ్ళపల్లి సైదులు, పొదిల కృష్ణ, నామిని సుధాకర్, కూన్ రెడ్డి, కృష్ణారెడ్డి, చెరుకుపల్లి ముత్యాలు, నకరేకంటి సైదులు మాదిగ, ప్రసాద్ నాయక్, అన్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రంజిత్, యాదగిరి రెడ్డి, కొంగరి రమణయ్య, సింగారపు నాగేష్, శేఖర్ రెడ్డి,యేసు రాజు, పోలే మధు,హనుమంతరావు, పాషా, కిషోర్, నామ లింగయ్య, పానుగంటి కోటయ్య, కొండల్, శ్రీహరి, నాగరాజు,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.










## ఘనంగా పల్లా వీరాభిమాని యాకూబ్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: పల్లా వీరాభిమాని మహమ్మద్ యాకుబ్ పాషా జన్మదిన సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ని శుక్రవారం హైదరాబాద్ లో కలసి ఆశీర్వాదం తీసుకున్నారు.జనగామ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి,ఇచ్చిన మాట ప్రకారం ఉచిత వైద్యం అందిస్తూ,కాలికి గాయం అయినప్పటికీ అభివృద్ధి లక్ష్యంగా ఎనలేని సేవలు అందిస్తున్న పల్లా పై ఉన్న అపారమైన అభిమానంతో “పల్లా తో మా పయనం” అనే పాటను వారు సొంతంగా. వ్రాయించి,పాడించి,వారు కూడా ఈ పాటకు కోరస్ అందించడం జరిగింది.ఈ పాటను పల్లా చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీను,జనగామ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం,సీనియర్ నాయకులు అబ్బాస్,జనగామ మండల మైనార్టీ అధ్యక్షులు యాకుబ్ పాషా,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు,జనగామ సోషల్ మీడియా ఇంచార్జ్ తుంగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్‌లోని గుర్రంగూడ, శ్రీనివాసపురం మరియు పంచాయతీ రాజ్ నగర్ కాలనీల్లో భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాలను పర్యటించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నీరు నిల్వ సమస్యలపై కాలనీవాసులతో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు.

## ఘనంగా హెూరే బు మినిస్ట్రీ మల్లెపల్లి లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించిన పాస్టర్ సునీల్‌కుమార్

మనస్సాక్షిప్రతినిధితిరుమలగిరి సాగర్ మామిడి ఏడుకొండలు
మల్లెపల్లి మండలం కొలుమంతలపాడు లో పాస్టర్ సునీల్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ర్యాలీ తీశారు అనేకమంది సేవకులను చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో సేవకులను పిలిపించడం జరిగింది అందులో దేశ సైనికుల గురించి రైతుల గురించి రాజకీయ నాయకుల గురించి ప్రార్థన నిర్వహించడం జరిగింది అందులో భాగంగా సంఘంలోనే సంఘస్తులు చుట్టుపక్కల వారు అనేకమంది పాలు పంపులు పొంది దేశభక్తి చాటారు

